

## A

## అడల్ట్స్ ఓన్లీ కథ!

# నా మొగుడు నాకే సొంతం

**...వి.డి.ఎస్.ప్రకాష్**

**ఆమె అలా చూస్తోంద** తడిని తమకంగా.

**అతడూ అంతే!** కన్రెప్పలైః వేయడం మరచి మరీ చూస్తున్నాడామెని **తన్మయంగా.**

**చిరుగాలికి** ఊగిసలాడుత ్న ముంగురులు-

**చిన్న** కదలికకే సన్నగా ఊగుతు చెవిలో గుసగుసలు

**చెబుతున్న** జూకాలు-

**అందాల** కాటుక కళ్లు-

**అరుణారుణ** అధరాలు-

ఆరాధనగా

చూస్తున్నాడతడు

మధురమైన ఆ సన్నివేశంలో మాట మూగవోయినా కళ్లలోనే ఉన్నాయి కాబోలు వేనవేల శృంగార కావ్యాలు. అత్యంత శ్రద్ధగా ప్రతి అక్షరం పఠిస్తున్న ఆనంద సందడి ఆ ఇద్దరిలోనూ.

అంతలో ఎక్కడ్నుంచి వచ్చిందో ఏమో, ఓ వెర్రిగాలి ఉవ్వెత్తున వీచడంతో ఆమె పైట జారింది.

ఎదురుగా రెండు సువర్ణ కలశాలు. శంఖ ా రపు మెడకు చిన్ని లాకెట్టు-గుండె చ ప వింటూ.

ఆ దృశ్యం చూసిన అతడికి ఒక్కసా శ్వాస ఆగిన అనుభూతి. ఉక్కిరిబిక్కిరయ్యాడ ..క్షణం.

ఆమె పైట సర్దుకోలేదు. అలాగే .స సులార బోస్తూ కవ్విస్తోందతడిని.

ఇక, ఆగడం అతడి వల్ల కాలేదు. మొ ి ఆమె చేతిని తాకాడు. విద్యుత్ ప్రకంపన. తర్వా మెల్లగా ఆమె భుజంపై చెయ్యి వేసాడు. ఆమె ము ్ని తన హృదయానికి హత్తుకున్నాడు. ఆమె వెచ్చ ఊపిరి తగిలి గుండెల్లో వేణువులు మోగుతుం ఆమెని మరింత దగ్గరగా అదుముకున్నాడు.

అంతే!

గాలి కూడా చొరపడలేనంత ఇరుకు కౌగిలి అది. ఎవరెవరో తెలీని మైకంలో ఒకరికొకరు మరింతగా పెనవేసుకుంటున్నారు.

ఒకరి పెదవులు మరొకరు కొరుకుతూ, ఒకరి ఎంగిలిని మరొకరు ఆస్వాదిస్తూ సుందర సురుచిర లోకాల్లో విహరిస్తున్నారు ఆ ఇద్దరూ.

సూర్యుడు చూడని అందాలను సైతం అతడు ముట్టుకుంటూ, ముద్దెట్టుకుంటూ ముచ్చటపడుతుంటే-

ఆమె తుమ్మెద లెరుగుని తేనియలను ఆత్మీయంగా అతడికి అందిస్తోంది.

''నో!'' గట్టిగా అరచి లేచింది శ్రావ్య.

''అలా జరగడానికి వీల్లేదు. అతడు నా సొంతం. నాకే సొంతం'' తల విదిలించిందొకసారి. దాంతో ఆమె మత్తు వీడింది.

సరిగ్గా అప్పుడే గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

అంటే, జీరో అవర్ అన్నమాట.

ఓ పక్క ఏసీ శీతల పవనాలు, మరో పక్క పలచని వెలుగులు విరజిమ్ముతున్న నీలిరంగు బల్బు, డబుల్‌కాట్‌పై ఉన్న తన ఒంటరి శరీరం-

ఎదురుగా చిర్నవ్వులు చిందిస్తున్న సందీప్ ఫొటో. ఏడాదిగా తనకు బాగా పరిచయమున్న పరిసరాలు.

ఫిల్మ్‌నగర్‌లోని అత్యాధునికమైన తన భవంతిలోనే తనుంది.

అంటే-

'ఆ ఇద్దర్నీ అంత దగ్గరగా చూసింది కలలో అన్న మాట'

ఒక్క-క్షణం రిలీఫ్ ఫీలయింది శ్రావ్య. అదీ ఒక్కక్షణమే. మరోసారి

ఆమెకు ఆ కల జ్ఞాపకానికి రాగా అ యతో గుండెల్లో చిన్న మంట రగుల్కొంది.

ఎంత దగ్గరగా ఉన్నారిద్దరూ! ఆ రెండు రీరాల్లో ఏ ఒక్క రహస్యం ఎవరూ దాచలేనంత ధీమ గా ఎంత పారవశ్యంతో మునిగి తేలుతున్నారిద్దరూ కలయి తేనెల్లో తెమ్మెర్లై ఎం.ఎం. స్క్రీన్‌పై ఈస్ట్‌మన్ కలర్‌లో చూపిమట్లుగా అతి దగ్గరగా చూసిందా ఇ ). ఈ రాత్రి ఇక్కడ కలలో చూడడం కాదు, ఆం వేశమం తటా మేమేం థియేటర్లలో రోజుకు నాలు లుగా ప్రేక్షకులంతా వీక్షిస్తూనే ఉన్నారు వారిద్దరి న్మయ త్వాన్ని. ఎందరెందరో దర్శకులు కొత్త కొ సన్నివే శాలు ఏర్చి కూర్చి మరీ చిత్రీకరిస్తున్నారు వ ద్దరిపై. రచయితలు పసందైన మాటలు, పాటలు మకూ ర్చుతుంటే ఊటీ చల్లదనాల్లో వెచ్చ వెచ్చని గిళ్లలో వలిగిపోతూ తన్మయంగా కెమెరాలకు వి భంగి మల్లో పోజులిస్తూ ఆనందిస్తూ ఉన్నారు.

అవును తెరపై ఆ ఇద్దరూ హిట్ పెయిర్ మకన్య, సందీప్.

అయితే, సందీప్ సిన్మాలు చూసే సాదా ా ప్రేక్ష కురాలు కాదు తను. అతడి జీవిత కథ యిక. అతడు తనకు తాళి కట్టిన భర్త.

పరాయి స్త్రీతో అతి సాన్నిహిత్యంగా భర్త ంటే ఏ భార్య సహించగలదు? తనూ అంతే!

టీవీ ఆన్ చేస్తే చాలు చెట్టా పట్టాలేసు ంటూ

## గ్లామర్‌క్వీన్

**కొంతమంది తారలు మేకప్ లే ండానే, వయసు మీద పడుతున్నా ఎంతో-అందంగా పిస్తారు. ఊర్మిళా మతోండ్కర్ ఈ జాబితాకి ందిన తార. 'దీవాంగే' చిత్రం షూటింగ్‌కి నగన్న తో, వన్నెతర గని అందంతో హాజరైన ఊర్మిళని చ సి యూనిట్ అంతా స్టన్ అయిపోయారట. అప్పు రంగీలా ఊర్మిళలా ఎంతో నాజూగ్గా కనిపిం ఊర్మి ళని చూసి మీ సౌందర్య రహస్యం మిటని అంతా అరా తీసేసరికి ఆమె సమాధ నం చెప్ప కుండా నవ్వుకుంటూ అక్కడినుండి ట్‌లోకి వెళ్లి పోయిందట. క్యా సీన్ హై అంటూ తా కామెంట్ చేశారట.**

మలేషియా, మారిషస్ సుందర తీరాల నే ధ్యంలో తన భర్తే మరో హీరోయిన్‌తో.

పత్రిక తిరగేస్తే చాలు సినీ ఫీల్డుకు కొత్త తరలి వస్తున్న తారల పేర్లతో జత కడుతూ తన పేరు. ఏవేవో లింకులు అంటగడుతూ 'గాసిప్' వా ు.

పోనీ, అలా షికారుగా బయటకొస్తే చా ప్రధాన కూడళ్లలో నిలువెత్తు కటౌట్లతో సందీప్ పక్కన

సమ్మోహనంగా మరో స్త్రీ.

తన చుట్టూ ఉన్న ప్రపంచం మొత్తం మీద అతడి విడి ఫొటోల కన్నా జంట జావళీలు పాడుతూ ప్రేమైకం'లో ఉన్న ఫొటోలే అధికం.

తనతో కలిసి ఉన్న ఫొటోలెన్ని? పర్సనల్ ఆల్బ మ్‌లో పెళ్లినాటి ఫొటోలు తప్ప.

ఒక్కసారిగా గొంతులోకి విషాదం ఎగిసింది. కళ్లలో నీళ్లు చిప్పిల్లాయి. ఇక ఉండలేకపోయింది.

కదిలి కదిలి ఏడుస్తూ ఆమె మరో కడలి అయింది.

'సందీప్ నా సొంతం! నాకు మాత్రమే సొంతం' అనుకుంది మరోసారి గట్టిగా.

ఇపుడీ రాత్రివేళ ఊటీ చలిలో సందీప్ ఏం చేస్తున్నాడు?

ఆ ఊహ రాగానే శ్రావ్య కళ్ల ముందు ఇందా కటి కల మెది లింది. ఒక్క సారి ఆమె గుండె భగ్గు మంది.

ఇక, ఆ రాత్రి ఆమెకు నిద్రకరువే.

★★★

ట్రింగ్... ట్రింగ్ ఫోన్ రింగయింది.

ఒక్క ఉదుటున లేచి అందుకుంది శ్రావ్య.

సందీప్ గొంతు ఆత్మీయంగా పలకరిస్తోంది-

''వాటె సర్‌ప్రయిజ్! ఇంకా నిద్రపోలేద రాత్రివేళ హాయిగా నిద్రలో ఉంటావేమో, డిస్టర్బ్ చేయడమెందుకని అనుకుంటూనే ఫోన్ చేసాను. ఏం చేస్తున్నావు?''

సమాధానమివ్వలేదు శ్రావ్య.

''నన్ను తలచుకుంటూ క్షణాలు లెక్కపెట్టు కుంటూ గడుపుతున్నావా? నేనూ అంతేనోయి. జతగా నువ్వు లేని ఈ ఊటీలో శీతల గాలులు శరీ రాన్ని కోసేస్తున్నాయి. మంచులో తడుస్తున్న వెన్నెలని చూస్తుంటే తొలిరేయి జాగారం గుర్తొస్తోంది. నింగి లోని తారలే అక్షరాలుగా నీకో ప్రేమలేఖ రాయాలని ఉంది. ఈ హీరోని చిత్రంగా కవిని చేసేస్తున్నావు శ్రావ్యా!''

సందీప్ చెబుతున్నాడు. అతడు ఒక్కో అక్ష రాన్ని వత్తి పలుకుతుంటే మంద్రస్థాయిలో మధు రగీతం వింటున్నట్లనిపించింది శ్రావ్యకి.

''మూగనోము పట్టావా? మాటాడ వోయి''

అంతవరకూ పంటి బిగువున ఆపు కుంటున్న దుఃఖాన్ని మరి ఆపలేకపో యింది శ్రావ్య. భోరుమని ఏడ్చేసింది.

కంగారుపడ్డాడు సందీప్.

''శ్రావ్యా! ఏమైంది? జరగరాని దేమీ జరగలేదు కదా!'' అడుగుతు న్నాడు సందీప్ ఆదుర్దాగా. అయిదు నిముషాల తర్వాత బలవంతంగా దుఃఖాన్ని అణచుకుంది శ్రావ్య.

తర్వాత చెప్పింది ''మీరు గుర్తొచ్చి అంతే!''

''అంతేనా, లేక జ్వరం తిరగబ డిందా?''

''మీరు వెళ్లిన మర్నాడే జ్వరం తగ్గింది. ఎన్నాళ్లు మీ షూటింగ్? ఎప్పుడొస్తు న్నారు?'' వరుసగా ప్రశ్నలు సంధించింది శ్రావ్య.

''మరో వారం దాకా వచ్చేందుకు వీలుప డదు. సాంగ్‌తోపాటు కొంత టాకీ పార్ట్ కూడా ఉంది. ఈరోజు షూటింగ్ సరిగ్గా సాగలేదు. నీకు తెలుసు కదా ఊటీ వాతావరణం. సూర్యుడు దాగుడు మూత లాడతాడు'' చిన్నగా నవ్వాడు సందీప్.

ఆ మాటలకు శ్రావ్య కూడా నవ్వింది. తర్వాత నెమ్మదిగా అంది- ''మీరే మనుకోకుంటే చిన్న ప్రశ్న''



కుండక్కే అర్థమైంది. వెంటనే అన్నాడు- ''సుకన్య ఖైరేతా హోటల్లో థర్డ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ వన్‌లో ఉంది తల్లితో సహా. నాకు ఫిఫ్త్ ఫ్లోర్‌లో రూం నంబర్ ఫైవ్ జీరో జీరో. షూటింగు స్పాట్‌లో 'గుడ్ మార్నింగ్', పేకప్ అయ్యాక 'గుడ్‌బై' తప్ప మా మధ్య సంభాషణకు చోటు లేదు. ఎదురుగా ఉన్నా నువ్వు తప్ప నాకెవరూ లేరు శ్రావ్యా''

''నా ప్రశ్న అదికాదండి''

వెంటనే అందుకున్నాడు సందీప్- 'సారీ, ఆ ప్రశ్నకు కూడా సమాధానం నాకు తెలుసు శ్రావ్యా. పెళ్లికాక ముందు సినీ జర్నలిస్టులు అడిగే రొటీన్ ప్రశ్నే అది. ఇపుడు ఇంట్లో కూడా ఇదే ప్రశ్న కదా. ఎలా మరిచిపోగలను? 'డ్యూయెట్'లో నర్తిస్తున్నా 'డ్యూటీమైండ్' నాది. పూర్తి ప్రొఫెషనల్‌ని. ఆమె శరీరం తాకుతున్నా రబ్బరు బొమ్మని తాకుతున్న ఫీలింగే తప్ప మరోలా డిస్టర్బ్ కాను. అమ్మాయిని తాకడం' అలవాటయిపోవడం వల్లనేమో మీ అన్పిం చదు. సరా!''.

''నాకు తెలుసు. అయినా ఆడదాన్ని, పైగా మీ భార్యని. నా మొగుడు నా సొంతం అనుకోవడం తప్పా?'' అమాయకంగా ప్రశ్నించింది శ్రావ్య.

''అర్ధరాత్రి... లోకమంతా ఆదమరచి నిదురలో ఉన్న వేళ హాయిగా కబుర్లు చెప్పాలని నీకు ఫోన్ చేస్తే నువ్వు చెప్పే కబుర్లు ఇవా?''

''అది కాదండి!..'' శ్రావ్య ఏదో చెప్పబోయింది.

ఇంతలో ఫోన్ కట్ అయింది. కనీసం 'గుడ్‌నైట్' అయినా చెప్పలేదన్న చింత ఇపుడామెని బాధిస్తోంది.

★ ★ ★

''ఆడది, అసూయ కవలలు. అందుకే, ఒకర్ని విడిచి ఒకరుండలేరు''

శ్రావ్యని తలచుకున్నపుడల్లా ఈ డైలాగ్ గుర్తొ స్తుంటుంది సందీప్‌కి. ఏదో సిన్మాలో ఈ డైలాగ్ తనే చెప్పాడు. అసూయ కూడా ప్రేమ తీవ్రతనే సూచి స్తుంది.

తను మరొకరి సొత్తు కాకూడదని, స్వచ్ఛంగా తన సొంతమే కావాలని లోకంలోని అందరి భార్యల్లాగానే శ్రావ్య కూడా భావించడం సహజం.

శుభలేఖలో వరుడి పక్కన వధువు ఒకసారి పేరు జత కలిసిన తర్వాత-

'ఇతడు నావాడు... ఈమె నా సొంతం' అన్న భావనే నూరేళ్ల జీవితాన్ని నిండుగా పండిస్తుంది.

శ్రావ్య కూడా 'నా మొగుడు నా సొంతం' అనుకోవడంలో తప్పులేదు కదా! అందుకే, శ్రావ్య సంధించే శతాధిక 'సిల్లీ క్వశ్చన్స్'కు రీజనింగ్ ఇస్తూ సమా ధానపరిచి సంతృప్తి పరుస్తుంటాడు సందీప్.

అవును. 'గ్లామర్' ఉన్న ప్రొఫెషనల్ ఉన్న తను ఇంట గెలవడం కూడా అవసరమే.

'వృత్తి జీవితం వేరు. వ్యక్తిగత జీవితం వేరు. ఈ రెండింటినీ సమర్థవంతంగా నిర్వహించడమే ఇపుడు తన ముందున్న సవాల్' అనుకున్నాడు సందీప్.

''ఏం సర్! మీలో మీరు నవ్వుకుంటున్నారు. మీ శ్రీమతి గుర్తొచ్చిందా?'' ఎదురుగా సుకన్య నవ్వుతూ.

''శ్రావ్య నిజంగా అదృష్టవంతురాలు సర్. పూజారి ప్రతిక్షణం దగ్గరే ఉన్నా భగవంతుడు భక్తుడ్నే కరుణిస్తాడు కదా'' మళ్లీ అంది సుకన్య. ఆ మాటలు అర్థం చేసుకోలేనంత అమాయకుడేం కాదు సందీప్. అయినా, అర్థం కానట్లు నటించాడు. అతడు ఇపుడూ విననట్లు నటిస్తున్నాడని తెలీని మొద్దవ తారం కాదు సుకన్య.

అందుకే, వారిద్దరూ తెరపై సూపర్‌హిట్ పెయిర్.

★ ★ ★

''హలో, శ్రీమతీ! ఊటీ నుంచి నీకేం తెచ్చానో తెలుసా?''

''ఏం తెచ్చుంటారు? పాటల్లో సుకన్య కట్టి వదిలేసిన గాగ్రాచోళీలు, పంజాబీ డ్రస్సులా?''

''నో!''

''మరేం తెచ్చుంటారు? మల్లెలు, మరువాలా? ఇవి హైదరాబాద్‌లో కూడా దొరుకుతాయి కదా!''

సందీప్ శ్రావ్యని గట్టిగా కౌగిలించుకున్నాడు.

''ప్లీజ్, వదులు''

''వదులుగా ఉందా! బిగుతుగానే కౌగిలించు కుంటా'' - అంటూ మరింత దగ్గరగా తీసుకున్నాడు శ్రావ్యని.

కోపంతో, అసహనంగా శ్రావ్య విడిపించుకోబో తుంటే మరి కాస్త గట్టిగా పట్టు బిగిస్తూ అన్నాడు సందీప్-

''ఆదివారం రాత్రి... అదే, ఊటీకి బయల్దేరే ముందు ఆదివారం రాత్రి కదా మనం కలుసుకున్నది. ఆ తర్వాత నీకు జ్వరం, నేను ఊటీకి. ఇపుడు నేను ఊటీ నుంచి జ్వరంతో వచ్చాను. చూడు, నా ఒళ్లు ఎంత వేడిగా ఉందో?''

శ్రావ్య అంది- ''వెంట జ్వరం తీసుకొచ్చారా?''

''వట్టి జ్వరమే కాదోయ్. ఊటీ నుంచి నా శరీ రాన్ని పవిత్రంగా తెచ్చాను'' అన్నాడు ప్రదీప్.

అలా అంటూనే ఆమెని మల్లెపూవులా సుతా రంగా ఎత్తుకుని బెడ్ రూంలోకి తీసుకొచ్చి 'డబుల్ కాట్'పై పడేసాడు.''పక్షం రోజుల విరహం ఇది. కాదనకు'' అంటూ నెమ్మదిగా ఆమెని ఆక్రమించుకొంటున్నాడు సందీప్.

''అమ్మాయిలను తాకడం అలవాటయిన ప్రొఫెషన్ కదా మీది. ఇపుడెలా రెచ్చిపోతున్నారు?'' శ్రావ్య అడిగింది.

''నీకు తెలీదా శ్రావ్యా! సెక్స్ శారీరక ఎక్సర్‌సైజ్ కాదు, మానసిక స్వాంతన కూడా. ప్రేమకు క్లైమాక్స్ సెక్సే అయినా కన్పించని మనసు చేసే ఇంద్రజాలం నీకు తెలీదా శ్రావ్యా? అయిదు నిముషాల అవసరం కోసమే అయితే వివాహమే అక్కర్లేదు. యాంత్రికంగా ఎవ్వరినైనా కలవవచ్చు. 'లవర్ బాయ్'గా సెల్యూలాయిడ్ మీద ఎంతో మంది అమ్మాయిలను 'లవ్' చేసిన ఇమేజ్ నాకుంది. అంతమాత్రాన వారందర్నీ ప్రేమించినట్టా? కేవలం 'నటన'..ఎదురుగా కెమెరా, ఎందరెందరో యూనిట్ సభ్యుల ముందు 'విచ్చల విడి'గా బరితెగించడం ఏ కళాకారుడూ చేయడు. అయితే, ఏ సిన్మాలో ఏ కథానాయిక ఉంటే ఆ కథానాయికను 'బరి'లోకి దింపినట్లు ప్రేక్షకులు నిజమని నమ్మేలా నీ మొగుడు చేస్తున్నాడనుకో. అసలైన కళాకారుడే కదా, అభినందించవూ''

శ్రావ్య అతడి మాటల్ని వింటోంది.

''ఇక, దాంపత్య విషయమా! నీ సాంగత్యంలో పరిపూర్ణత్వం సిద్ధిస్తున్న అనుభూతి కలుగుతోంది. ఎందుకంటే స్త్రీ, పురుషులు విడివిడిగా అరసున్నాలే. కలిసినపుడే సంపూర్ణత్వం. అవునా..?''

ఆమె ఏదో చెప్పేలోగా ఆమె పెదవుల్ని తన పెదవు లతో బంధించాడు సందీప్. అతడి చేతులు ఆమెనెక్కడెక్కడో తడుముతున్నాయి. ఆమె ధరించిన ఆకుపచ్చని చీర ప్రకృతి చేసిన ఆకుపచ్చని సంతకంలా ఉంది. ఆమెలో అతడికి సృష్టి కన్పిస్తోంది. ఓ చోట తలెత్తుకు గర్వంగా నిలిచిన హిమగిరులూ, మరో చోట జర్రున జారే లోతయిన పాతాళాలు, ఇంకో చోట వెన్నెల్లో అందంగా ప్రవహించే గంగా గోదావరులూ, మరో చోట కృష్ణా కావేరి, కన్యాకుమారి... ఇలా, ఎన్నెన్నో సౌందర్యాలు ఆమె సాన్నిధ్యంలో అతడికి అగుపిస్తున్నాయి.

అతడిలో అంబరాన్నంటిన సంబరం. వెండిమబ్బుల్ని చేత్తో తాకిన ఆనందం. తారలతో కరచాలనం చేసిన అనుభూతి. అవును- అతడిపుడు 'ప్రకృతి'నే జయిస్తున్నాడు.

☆

